క్లుప్తంగా...

బీసీ కమిషన్ చైర్మన్‌కు నేతల స్వాగతం



శంషాబాద్: బీసీ కమిషన్ జాతీయ చైర్మన్ హన్సరాం గంగారాం అహిం గురువారం హైద రాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా శంషా బాద్ ఎయిర్‌పోర్టులో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్య క్షుడు బైతి శ్రీధర్ ఆయనకు స్వాగతం పలి కారు. బీసీల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పం దిస్తూ కమిషన్ దృష్టికి తీసుకురావాలని ఈ సం దర్భంగా ఆయన సూచించారు.

హైదర్షాకోట్‌లో సందడి చేసిన సింధు



కార్యక్రమంలో పాల్గొన్న పీవీ సింధు

బండ్లగూడ: హైదరాబాద్‌లోని హైదర్షాకోట్ రిల యన్స్ రిటైల్ స్టోర్‌లో నిర్వహించిన కార్యక్రమా నికి బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రిలయన్స్ రిటెయిల్ భాగస్వామ్యంలో స్టేఫ్రీ డ్రీమ్స్ అన్ ఇంటెరప్టెడ్ పేరుతో పోటీలను నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి పీవీ సింధు అందజే శారు. ఈ సందర్భంగా స్టేఫ్రీ బ్రాండ్ అంబాసి డర్ పీవీ సింధు మాట్లాడుతూ అభిమానుల కలలు, ఆకాంక్షలను మరింత తెలుసుకునేం దుకు తాను ఎల్లప్పుడూ వారితో సన్నిహితంగా ఉండటానికి ఇష్టపడతానన్నారు.

నేడు కార్వాన్‌లో మంత్రి తలసాని సమీక్ష

గోల్కొండ: కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయ బోనాల ఏర్పాట్లపై నేడు కార్వాన్ శ్రీ దర్బార్ మైసమ్మ ఆలయం వద్ద సమీక్ష సమావేశం జరగ నుందని దర్బార్ మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ అమర్‌సింగ్ తెలిపారు. ఈ సమీక్ష సమావేశానికి మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్యఅతి థిగా హాజరవుతారని తెలిపారు. ఉదయం 10:30 గంటలకు ఆలయ ప్రాంగణంలో జరిగిన ఈ సమీక్ష సమావేశంలో వివిధ శాఖల అధి కారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

'సండే ఈవినింగ్ టాక్'

రాయదుర్గం: బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యం లో గచ్చిబౌలిలోని శాంతిసరోవర్‌లో ఆది వారం 'సండే ఈవినింగ్ టాక్' నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేశారు. సాయంత్రం 6.30 గం టల నుంచి రాత్రి 8 గంటల వరకు ఈ కార్య క్రమం సాగుతుంది. ఈ సందర్భంగా 'మూవింగ్ ఫ్రమ్ ఫియర్ టు లవ్' అనే అంశం పై ప్రఖ్యాత అంతర్జాతీయ మెడిటేషన్ టీచర్ చైనాకు చెందిన బి.కె.స్వప్న ప్రత్యేక ఉపన్యాసం చేస్తారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 040–23001234లో సంప్రదించవచ్చు.

రేపు శాంతి సరోవర్‌లో సాయినిఖిత అరంగేట్రం

రాయదుర్గం: ఆంధ్రనాట్యం నృత్య ప్రదర్శ నతో 16 ఏళ్ల సాయినిఖిత అరంగేట్రం చేయ నుంది. గచ్చిబౌలి శాంతిసరోవర్‌లోని గ్లోబల్ పీస్ ఆడిటోరియంలో శనివారం సాయంత్రం 6 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించేం దుకు ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో బ్రహ్మ కుమారీస్ రీజనల్ సెంటర్స్ ఇన్‌చార్జీ రాజయోగి బీకే కుల్‌దీప్, కెమెరామెన్, ఎడిటర్, దర్శకుడు మీర్, ఆయన సతీమణి భువనేశ్వరి, ప్రముఖ నటులు మధుశాలిని, గోకుల్ ఆనంద్ పాల్గొంటారు.

3న గురుపౌర్ణమి వేడుకలు

రాయదుర్గం: టెలికామ్‌నగర్‌లోని సాయిదత్త గణపతి ఆలయంలో గురుపౌర్ణమి ఉత్సవా లను సోమవారం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు డి రవీం దర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి గురువారం ఉత్సవాల ఏర్పాట్లను వివరించారు. ఉదయం 5.30 గం టలకు సాయిబాబాకు కాగడ హారతితో ఉత్సవాలు ప్రారంభిస్తారు. 7 గంటల నుంచి 8 గంటల వరకు పంచామృతాభిషేకం, సాయిఅ ష్టోత్త రాలు, విష్ణుసహస్రనామం, భజన కార్య క్రమాలు, 9 గంటలకు శేజ్ హారతితో ఉత్స వాలు ముగుస్తాయి.

జంతువుల వ్యర్థాలపై స్పెషల్ డ్రైవ్

గోల్కొండ: బక్రీద్ కోసం బల్దియా వ్యర్థాల తరలింపునకు ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేశారు. జంతువుల వ్యర్థాలు తరలించడానికి కార్వాన్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో చెత్త ఎప్పటికప్పుడు తరలించడానికి స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బక్రీద్ పండగ రోజు ముస్లింలు జంతువులను ఖుర్బానీ ఇస్తారు. కాగా బస్తీలలో దుర్గంధం వ్యాపించకుండా జం తువుల వ్యర్థాలను ఎప్పటికప్పుడు తరలిం చడం పట్ల ఆయా ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు



గోల్డన్ టెంపుల్‌లో శ్రీలక్ష్మీ వేంకటేశ్వంస్వాములకు మల్లెపూల అలంకరణ



తొలి ఏకాదశి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

మణికొండ: తొలి ఏకాదశిని పురస్కరించుకుని గురువారం విష్ణు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం, మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని సెక్రటేరియట్ కాలనీలోని గోల్డెన్ టెం పుల్ శ్రీ వేంకటేశ్వరస్వామిలకు ఉదయం అష్టో త్తర శత కలశ అభిషేక సేవ, 108 లీటర్ల పాలతో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వార్లకు అభిషేక సేవ, అనంతరం మల్లెపూలతో అలంకరణలు చేశారు.

అమ్మపల్లి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు

శంషాబాద్ రూరల్: మండలంలోని నర్కూడ శివా రులో ఉన్న అమ్మపల్లి (శ్రీ సీతారామచంద్ర స్వామి) ఆలయంలో గురువారం తొలి ఏకాదశి పూజలు నిర్వహించారు. మూలవిరాట్‌కు అభిషే కం, అర్చన చేశారు. ఉత్సవ మూర్తులకు అభి షేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు హాజరయ్యారు.

పండుగలను కలిసిమెలిసి జరుపుకోవాలి

రాజేంద్రనగర్: ప్రజలు తమతమ పండుగలను గౌరవించుకుంటూ కలిసిమెలిసి జరుపుకోవాలని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీని వాస్‌రెడ్డి అన్నారు. గురువారం తొలి ఏకాదశి పం డుగను పురస్కరించుకొని దేవాలయాలోల ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిం చారు. అలాగే డివిజన్‌కు చెందిన ముస్లిం సోదరు లతో కలిసి మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వ హించి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



తొలి ఏకాదశి పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండగ



ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుతున్న మేయర్ మహేందర్‌గౌడ్

బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలో ఘనంగా బక్రీద్ పండగను జరుపు కున్నారు. మేయర్ మహేందర్‌గౌడ్ ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అన్నారు.

అత్తాపూర్: రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజ న్‌లో బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. మసీదుల వద్ద భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఒకరికొక్కరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేశారు.

శంషాబాద్: బక్రీద్ వేడుకలు పట్టణంలో ఘనంగా జరిగాయి. పట్టణంలో ఈద్గా వద్ద వందలాది మంది ముస్లింలు భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు చెప్పారు. ఈద్గా వద్ద జరిగిన ప్రార్థనలో భారత–అ మెరికా ద్వంద్వ పౌరసత్వ ప్రథమ పౌరుడు ఇఫ్తెకార్ అహ్మద్ షరీఫ్, ఎంఏ శుకూర్, మహ్మద్ గౌస్, అలి భాయి, అజీజ్, నిసార్,మసూద్ అలీఖాన్, హైదర్ పాషా,అజహర్, సలీంఖాన్ తదితరులున్నారు.



ఈద్గా వద్ద ప్రార్థనలో పాల్గొన్న ముస్లింలు

సందర్శకుల సందడి

చార్మినార్: పాతబస్తీలోని పర్యాటక స్థలాలన్ని సం దర్శకులతో సందడిగా కనిపించాయి. బక్రీద్ సంద ర్భంగా సెలవు కావడంతో పాతబస్తీలోని సాలార్ జంగ్ మ్యూజియం, హెచ్ఈహెచ్ నిజాం మ్యూజి యం, చార్మినార్, చౌమహల్లా ప్యాలెస్ పర్యాటకుల రద్దీతో కళకళలాడాయి. ఉదయం నుంచి వర్షం లేకపోవడంతో సందర్శకులు ఎక్కువ సంఖ్యలో పాతబస్తీలోని పర్యాటక స్థలాలను సందర్శించారు. చారిత్రాత్మకమైన చార్మినార్ కట్టడం వద్ద సంద ర్శకులు సందడి చేశారు. సీపీపీ (చార్మినార్ కాలిబాట పనులు)తో చార్మినార్ కట్టడం నలువై పులా విశాలమైన ఖాళీ స్థలం అందుబాటులోకి రావడంతో పాటు అందమైన గ్రానైట్ రోడ్లు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి.

4న దేవిరెడ్డి రామకోటేశ్వరరావుకు రంగస్థల పురస్కార ప్రదానం

నాంపల్లి: ప్రముఖ రంగస్థల నిపుణుడు గరిమెళ్ల రామమూర్తి 87వ జయంతిని పురస్కరించుకుని నటుడు దేవిరెడ్డి రామకోటేశ్వరరావుకు రంగస్థల పురస్కారం–2023 ప్రదానం చేస్తున్నట్లుగా నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. రసరం జని సంస్థ ఆధ్వర్యంలో జూలై 4న సాయంత్రం 6 గంటలకు నాంపల్లిలోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలో పురస్కార ప్రదానో త్సవ సభ జరుగుతుందని తెలిపారు. సాంస్కృ తిక బంధు సారిపల్లి కొండలరావు అధ్యక్షతన జరిగే సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రభుత్వ సల హాదారు డాక్టర్ కేవీ రమణాచారి హాజరవుతు న్నట్లు తెలిపారు. విశిష్ట అతిథిగా తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య తంగెడ కిషన్‌రావు, సాహి తీవేత్త వోలేటి పార్వతీశం, నాటక ప్రయోక్త డాక్టర్ డి.ఎస్.ఎన్.మూర్తి పాల్గొంటారని తెలిపారు. అల్లిన కల్చరల్ అసోసియేషన్ వారిచే సత్యమేవ జయతే నాటికను ఈ సందర్భంగా ప్రదర్శించబోతున్నట్లు తెలిపారు.

పీవీ నర్సింహారావు జయంత్యుత్సవాలు

సుల్తాన్‌బజార్: పీవీ నర్సింహారావు జయం త్యుత్సవాలు గురువారం సాయంత్రం శ్రీకృష్ణ దేవారాయ తెలుగు భాషా నిలయంలో ఘనంగా జరిగాయి. భాషా నిలయం ఆధ్వర్యంలో నిర్వహిం చిన ఈ సభకు డాక్టర్ సీనియర్ జర్నలిస్ట్ కె.రాం చంద్రమూర్తి పీవీ నర్సింహారావు వ్యక్తిత్వంపై కీలక ప్రసంగం చేశారు. నర్సింహారావు జయంతి సందర్భంగా పాఠశాల స్థాయి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ కేవీ రమణాచారి బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పీవీ నర్సింహారావు బహుముఖ ప్రజ్ఞశాలి అని కొనియాడారు. భాషా నిలయం అధ్యక్షులు నూతి శంకర్‌రావు, ఉపాధ్య క్షులు కె.చంద్రప్రకాష్ రావు, గౌరవ కార్యదర్శి ఉడ యవర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలమురళీకృష్ణ జయంతి

నాంపల్లి: పద్మ విభూషణ్ డాక్టర్ మంగళంపల్లి బాల మురళీకృష్ణ 93వ జయంతిని గురువారం పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నం దమూరి తారక రామారావు కళామందిరంలో రాగవర్ధని కల్చరల్ సొసైటీ, హోప్ సంస్థల సం యుక్త నిర్వహణలో ఘనంగా జరిగాయి. డాక్టర్ మంగళంపల్లి బాల మురళీకృష్ణ ప్రియ శిష్యులు డీవీ మోహన్ కృష్ణ శిష్య బందం చేత బాలమురళి రచించిన గణపతి ప్రార్థనతో వేడుకలను ప్రారం భించారు. అనంతరం పీఎస్‌కే రమాకాంత్ గాత్రం , ఇషిత, మయూఖ్ గాత్ర యుగళంతో గానం చేశారు. ముఖ్యఅతిథులుగా శేషాచారి, రాఘవాచా రి, ఆత్మీయఅతిథిగా నేమాని సోమయాజు హాజర య్యారు. సభానంతరం మోహనకృష్ణ శిష్యురాలు మాళవిక బాలమురళి రచనలతో గాత్ర కచేరి సమ ర్పించగా వయొలిన్ వీఎస్‌పీ గాయత్రి శివాని, మదంగంపై పెరవలి జయభాస్కర్, ఘటంపై నేమాని సోమయాజులు వాద్య సహకారం అందిం చారు. సాయి వైష్ణవి గాత్ర సహకారం అందించారు.

పోచమ్మ గడ్డలో 9న బోనాలు

శంషాబాద్: పట్టణంలోని పోచమ్మగడ్డ బస్తీలోని పోచమ్మ దేవాలయంలో జులై 9 బోనాలు నిర్వ హించనున్నట్లు కమిటీ సమావేశంలో నిర్ణయిం చారు. గురువారం దేవాలయంలో కమిటీ సభ్యులు, బస్తీ వాసులు సమావేశమయ్యారు. పోచమమ్మ బస్తీ బోనాలను ఘనంగా నిర్వహిం చాలని నిర్ణయించారు. ఘటాల ఊరేగింపు తది తర కార్యక్రమాలపై చర్చించారు. బోనాల సంద ర్భంగా స్థానిక మౌలికవసతుల కల్పనపై మున్సి పల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. కార్యక్ర మంలో చింతల నందకిశోర్, కె. ప్రశాంత్, సాయిరాం, లింగం, సిద్దులు, మహేందర్, రవి పాల్గొన్నారు.



పోచమ్మ దేవాలయంలో సమావేశమైన బస్తీవాసులు,కమిటీ సభ్యులు

బీటీ రోడ్డు ఏర్పాటుకు మార్కింగ్



మార్కింగ్ పనులను పరిశీలిస్తున్న ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులు

రాయదుర్గం: నానక్‌రాంగూడ ప్రధాన రోడ్డును జీహెచ్‌ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ ఇంజనీరింగ్, టౌన్‌ప్లానింగ్ అధికారులు గురువారం పరిశీలిం చారు. నానక్‌రాంగూడలోని ప్రభుత్వ పాఠశాల నుంచి ఎస్‌బీఐ బ్యాంకు వరకు బీటీరోడ్డుగా మార్చాలని తలపెట్టారు. శేరిలింగంపల్లి సర్కిల్ ఈఈ శ్రీనివాస్, డీఈ విశాలాక్షి, ఏఈ జగదీష్, వర్క్‌ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్, టౌన్‌ప్లానింగ్ అధికా రులు, ఉద్యోగులు చైన్‌మెన్ జావిద్, శ్రీనివాస్‌లు పరిశీలనలో పాల్గొన్నారు. ఈ రోడ్డు గుంత లమయంగా మారడం, ప్రతి ఆదివారం సంత కూడా నిర్వహిస్తుండడంతో ఈ రోడ్డు ప్రాధాన్యత సంతరించుకుంది. గతంలో ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు వెళ్ళేందుకు ప్రధాన రోడ్డు ఇది. ఈ రోడ్డును బీటీరోడ్డుగా మార్చేందుకు చర్యలు చేపడుతున్నారు.

జగదాంబికకు మూడవ బోనం

గోల్కొండ: గోల్కొండ జగదాంబిక మహంకాళి అమ్మవారికి శనివారం 3వ బోనం పూజ ఘనంగా నిర్వహించారు. పూజకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. నగీ నాబాగ్‌లోని బ్యారెక్స్‌లో మహిళలు అమ్మవార్లకు నైవేద్యం తయారు చేసుకుని ముందుగా నాగదేవత పుట్టకు పూజలు నిర్వహించారు. అక్కడి నుంచి శివస త్తుల విన్యాసాలతో అమ్మవారి దర్శనానికి బయలు దేరారు.

భారీ బందోబస్తు..

బక్రీద్ పండుగ, బోనం 3వ పూజ ఒకేరోజు రావడం తో పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాట్లు చేశారు. సౌత్ వెస్ట్ జోన్ డీసీపీ కిరణ్ ఖరేతో పాటు ట్రాఫిక్ పోలీసులు తెల్లవారు జాము నుంచే బం దోబస్తును పర్యవేక్షించారు. బక్రీద్ ప్రార్థనలు ఉదయం 6.30 గంటల నుంచే ప్రారంభం కావడం తో పోలీసులు మసీదుల వద్ద తెల్లవారు జాము 4 గంటల నుంచే టికెట్లు ఏర్పాట్లు చేశారు.

సీఎం కేసీఆర్ వల్లే బోనాలకు గుర్తింపు..

ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ పండగలు గుర్తిం పునకు నోచుకోలేదని, అప్పటి పాలకులు తెలం గాణ పండుగలంటే చిన్నచూపు చూశారని బీఆ ర్ఎస్ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జి జీవన్‌సింగ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచే బోనాలు, బతుకమ్మ పండుగలకు ప్రపంచ గుర్తింపు లభించిందన్నారు. అనంతరం అమ్మవారి వృత్తిపని సంఘం అధ్యక్షుడు సాయిబాబాచారి ఆయనను సన్మానించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్ తదితరులు

బండ్లగూడ: అభివృద్ధి పనుల్లో నాణ్యతలోపాలు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్‌లో 49 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపడుతున్నారు. గురువారం స్థానిక కార్పొరేటర్ పద్మావతిపాపయ్యయాదవ్‌తో కలిసి ఆయన పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు, కాంట్రాక్టర్లు నాణ్యతలోపం లేకుండా పనులు పూర్తి చేయాలని సూచించారు. అభివృద్ధి పనులకు ప్రజలు సహక రించాలన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకోవడంతో పాటు వాటికి శాశ్వత పరి ష్కారాలు చూపించడం జరుగుతుందన్నారు. రోడ్లు, డ్రైనేజీ, పారిశుధ్యం, వీధిదీపాలు, మంచి నీరు తదితర వాటికి మొదటి ప్రాధాన్యత ఇస్తు న్నామన్నారు. పనులు సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

బూత్‌స్థాయి నుంచి పార్టీ బలోపేతం



బుద్వేల్‌లోని 162వ బూత్‌లో సమీక్షిస్తున్న బీజేపీ నాయకులు

రాజేంద్రనగర్: రాజేంద్రనగర్‌లో భారతీయ జనతా పార్టీని బూత్‌స్థాయి నుంచి బలోపేతం చేసేందుకు ప్రతి రోజు కాలనీలు, బస్తీలలో పర్యట నలు నిర్వహిస్తున్నామని డివిజన్ బీజేపీ అధ్య క్షులు జి.బాబురావు వెల్లడించారు. ప్రధాన మం త్రి నరేంద్రమోదీ ప్రారంభించిన మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్ కార్యక్రమంలో వారం రోజుల పాటు శిక్షణ తరగతుల్లో పాల్గొన్న తమిళనాడు నుంచి సహవిస్తారక్ మోహన్‌కుమార్ గురువారం బుద్వేల్‌లోని 162వ బూత్‌ను సమీక్షించారు. 10 రోజుల పాటు డివిజన్‌లోని ప్రతి బూత్‌ను శక్తివంత మైన బూత్‌గా తయారు చేసేందుకు పలు సూచనలు, సలహాలు అందించడంతో పాటు నివేది కను కేంద్ర పార్టీకి పంపుతామన్నారు. ఈ సందర్భం గా బీజేపీ నాయకులు మోహన్‌కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ, సీనియర్ నాయకులు చంద్రమౌళిగౌడ్, బి.కుమార్, రాందేవ్‌రెడ్డి, జంగారెడ్డి, వెంకటేష్‌గౌడ్, ఉప్పరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధే ఎజెండాగా మోదీ పాలన

మణికొండ: దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ఎం జెండాగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ఆధ్వర్యం లోని కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని బీజేపీ మణికొండ మున్సిపాలిటీ అధ్యక్షుడు సి.బీరప్ప అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసనగర్, ప్లెజెంట్‌వ్యాలీ, చైతన్యకాలనీ, హనుమాన్‌నగర్ కాలనీలలో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటికి బీజేపీ కార్య క్రమం నిర్వహించారు. గత 60 సంవత్సరాలలో జరగని ప్రగతి దేశంలో ఇపుడు కొనసాగుతుంద న్నారు. బీజేపీ జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి ఇందిర, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కె. శ్రీని వాస్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్లెజెంట్‌వ్యాలీ కాలనీలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి



హాథ్ సే హాథ్ జోడో యాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

బండ్లగూడ: కాంగ్రెస్ పార్టీ హయంలోనే దేశం, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని టీపీ సీసీ ప్రధాన కార్యదర్శి బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ సమక్షంలో అన్నారు. హాథ్ సే హాథ్ జోడో అభి యాన్ యాత్ర బొర్రా జ్ఞానేశ్వర్‌ముదిరాజ్ సమక్షం లో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి అధ్యక్షతన పాదయాత్రను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. గురువారం ఐదవ రోజు శాంతిన గర్ ఫేస్–1,2,3,4 కాలనీలలో ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తు ప్రజా వ్యతిరేక విధానా లను గడపగడపకు తీసుకువెళ్లారు. కార్యక్రమంలో ఏ–బ్లాక్ అధ్యక్షులు డి.నవీన్, తలారీ ప్రేమ్‌కు మార్, బోగాల శ్రీనివాస్, లక్ష్మణ్, అంకం శ్రీని వాస్, సుధాకర్, రవికాంత్, విష్ణు పాల్గొన్నారు.

ఎప్పటికప్పుడు వ్యర్థాల తొలగింపు

చార్మినార్: బక్రీదు సందర్భంగా వీధుల్లోని జంతు వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించారు. పాతబ స్తీలో ఇరువర్గాల ప్రజలకు అసౌకర్యాలు కలుగకుం డా జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోన్ అధికారులు తగిన ఏర్పాట్లు చేశారు. బక్రీద్ సందర్భంగా ఏర్పడిన యానిమల్ వేస్టేజీని ఎప్పటికప్పుడు తొలగిం చామని జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోనల్ కమిషనర్ నామా సామ్రాట్ అశోక్ తెలిపారు. కీలకమైన అన్ని ప్రాంతాల ప్రజలకు ప్లాస్టిక్ బ్యాగ్‌లను ఉచితంగా అందజేశామన్నారు. పాతబస్తీలోని పోలీస్‌స్టేషన్ల పరిధిలో జేసీబీలను అందుబాటులో ఉంచి పేరుకు పోతున్న చెత్తను ఎప్పటికప్పుడు తొలగించినట్లు ఆయన తెలిపారు.

పార్టీకి యువతే బలం

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్

శంషాబాద్: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువతే కీలకమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. యూత్ కాంగ్రెస్ రాజేంద్రన గర్ నియోజకవర్గ ఇన్‌చార్జి కె. నాగేందర్ రెడ్డి ఆధ్వ ర్యంలో పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ యువత కుపెద్ద పీట వేస్తుందన్నారు. యువతరం తలుచుకుంటే రానున్న ఎన్నికల్లో రాజేంద్రనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ భారీ మెజార్టీ సాధిం చడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్ర మంలో యూత్ నాయకులు అభిలాష్, సతీష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జ్ఞానేశ్వర్ ముదిరాజ్

యోగాతో ఆరోగ్యంగా జీవించొచ్చు



యోగాసనాలు వేయిస్తున్న చారి

మణికొండ: ప్రతి ఒక్కరు ప్రతి రోజు ఓ గంట పాటు యోగా చేస్తే ఆరోగ్యంగా జీవించవచ్చని భారతీయ యోగా సంస్థాన్ రాష్ట్ర అధ్యక్షుడు చారి అన్నారు. గురువారం మణికొండ మున్సిపాలిటీ, అలకాపూర్ టౌన్‌షిప్ ఎంజీ పార్కులో యోగా శిబిరం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగాతో మన శరీరం, మెదడు మన అదుపులో ఉండి అన్ని పనులను సక్రమంగా చేయగలుతామన్నారు. అందుకే ప్రపంచ వ్యాప్తం గా యోగాకు అంత గుర్తింపు వచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వేర్దన్ నాయక్, కార్యదర్శి యుగెందర్‌రావు పాల్గొన్నారు.